





## శివారు ప్రాంతాల్లో వేగంగా జరుగుతున్న నగరీకరణ, పట్టణీకరణలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**మేడ్చల్ – జనవరి 8:(నవభూమి బ్యూరో)** మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో భాగంగా నిర్వహించిన దిశ" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి గారి, బండారి లక్ష్మారెడ్డి అరికెపూడి గాంధీ హాజరై స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలు, చేపట్టవలసిన చర్యలపై చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో 10% మూసి బాధితులకు ప్రభుత్వం ఇస్తామని అంటున్నా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వచ్చి ఉండేందుకు వారు ముందుకు రావడం లేదు. మిగిలి ఉన్న ప్లాట్ లలో కనీసం 10% స్థానికంగా ఉన్నవారికి కేటాయింపులు చేపట్టాలి. కుత్బుల్లాపూర్ లో వివిధ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద లబ్ధిదారులకు ఇల్లు అప్పగించాము కానీ వారికి అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించలేదు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అంగన్ వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేషన్ షాపులను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ఎటువంటి స్మశాన వాటికలు లేవు. కావున ప్రభుత్వ స్థలాలలో (హిందూ, ముస్లిం, క్రిస్టియన్లతో పాటు ఇతరులకు) స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయించి అన్ని వసతులతో కూడిన స్మశాన వాటికలను నిర్మించి ఇవ్వాలి. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద అన్నీ మతాల వారికి అనుగుణంగా ప్రార్థన మందిరాలు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించాలి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్లలోని నడిచే 33 స్వచ్ఛ ఆటోలలో 30 ఆటోలు పాడైపోవడంతో చెత్త తరలింపులో తీవ్ర జాప్యం జరగడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుంది. గతంలో పారిశుద్ధ నిర్వహణలో ఎన్నో స్వచ్ఛ్ అవార్డు"లను తెలుసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నేడు ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండడం బాధాకరం. కాబట్టి వెంటనే ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలకు మందులను రంగారెడ్డి జిల్లా నుంచి తీసుకురావాలంటే రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతుందని కాబట్టి మందులను రంగారెడ్డి జిల్లా నుంచి కాకుండా మేడ్చల్ జిల్లా నుంచి సరఫరా చేసినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవాఖానాలకు వేగంగా మందులను అందజేయవచ్చు. కుత్బుల్లాపూర్ లోని హెచ్ఎంటి స్థలంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థల సేకరణ చేపట్టడం జరిగిందని, వెంటనే మెడికల్ కాలేజీ నిర్మాణంతోపాటు నర్సింగ్ కళాశాలను నిర్మించే పనులను ప్రారంభించాలి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లో, హెల్త్ సెంటర్లలో మౌలిక వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలను చేపట్టాలి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్ లోని 5వ, 32వ వార్డులను అంగన్ వాడి కేంద్రాలకు నూతన బిల్డింగులను నిర్మించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని సెంటర్లలో అంగన్వాడి టీచర్లు, ఆయాల కొరత తీవ్రంగా ఉన్నందున నూతన నియామకాలు చేపట్టి అంగన్వాడీలలో సిబ్బంది కొరతను తగ్గించాలి. మధ్యాహ్న భోజనానికి వినియోగించే వంట సామాగ్రి కొరత కూడా తీవ్రంగా ఉన్నందున వంట సామాగ్రిని అందజేసినట్లయితే మధ్యాహ్న భోజన సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుంది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని మహేశ్వరం, బాచుపల్లి అంగన్వాడి సెంటర్లకు ఎటువంటి ప్రహరీ గోడ లేదు. అదేవిధంగా టాయిలెట్లను కూడా నిర్మించకపోవడంతో విద్యార్థులతోపాటు సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాబట్టి వెంటనే ఈ అంగన్వాడి సెంటర్లలో ప్రహరీ గోడ, బాత్రూం నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలి



## కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం

- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి–** గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఈ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఈ శాఖలకు సంబంధించి వారు పలు అంశాలను చర్చించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నతనంలోనే మంచి పోషక ఆహారాన్ని అందించడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వారిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. జువైనల్ హోమ్స్ లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయి, ఇందుకుగాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్ కిడ్స్ అందిస్తామని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు తెలిపారు. స్పోర్ట్స్ కిట్స్ అందజేయాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డికి సమావేశం నుంచి సూచించారు. శిశు విహార్ లో ప్రస్తుతం ఉన్న శిశువుల సంఖ్య వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సహాయం తదితర అంశాలపై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితి పైన డిప్యూటీ సీఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్ద వ్యాపారాలకు పనికొచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులకు స్వల్పకాలిక శిక్షణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్ళలో వినియోగిస్తున్నారు, ఈ ప్రయోగం విజయవంతం అయితే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్ ల సేవలు వినియోగిస్తామని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. దీంతోపాటు ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ సెంటర్లు దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నాయని మంత్రులు వివరించారు. కేంద్ర సౌజన్యంతో కొనసాగుతున్న పథకాలు, నిధుల విడుదల, భవిష్యత్తులో ఈ పథకాలకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్‌లలో వీడియోలను చూసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్టు

- నిందితుడి వద్ద నుండి 80 గ్రాముల బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్, బైకు స్వాధీనం

6



**కూకట్‌పల్లి, జనవరి 8, నవభూమి ప్రతినిధి:** యూట్యూబ్ లలో చైన్ స్నాచింగ్ కు సంబంధించిన వీడియోలను చూస్తూ అదే తరహాలో దొంగతనాలకు పాల్పడిన ఓ వ్యక్తిని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. అతని వద్ద నుంచి 80 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు సెల్ ఫోన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక సీఐ ముత్తు తో కలసి కూకట్ పల్లి ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావు నిందితుడి వివరాలను వెల్లడించారు. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం..కృష్ణా జిల్లాకు చెందిన కొట్టి సాయిరాం (28) ఉద్యోగ నిమిత్తం కొద్దిరోజుల క్రితం కూకట్‌పల్లి వచ్చి, ఓ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న సాయిరాం దొంగతనం చేయాలని అనుకున్నాడు. ఐతే యూట్యూబ్ లలో చైన్ స్నాచింగ్ లకు సంబంధించిన వీడియోలను తరచూ చూస్తుండేవాడు. దీంతో మొదటగా ఈ నెల నాలుగో



తేదీన వివేకానంద నగర్‌లో కర్రె శ్వేత(24) అనే మహిళ ఆఫీస్ కి వెళ్తుండగా.. బైకు పైనుండి వచ్చిన సాయిరాం, ఆమె మెడలో నుండి 8 తులాల బంగారు గొలుసు తెంచుకొని పరారయ్యాడు.

# పోలీసులకే భద్రత కరువు

## మీ పాలనలో ప్రజల ప్రాణాలు కాపాడిన పోలీసుల జీవితాలకే 'భద్రత' లేకుండా పోవడం సిగ్గు చేటు

## మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి 8, నవ భూమి ప్రతినిధి–** రిటైర్డ్ పోలీసు ఉద్యోగి సాధిక్ అలీ 8 నెలల నుంచి తనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నానని, ఇక అతహత్యే శరణ్యం అంటూ ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. మీ పాలన అన్ని వర్గాలతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా శాపంగా మారింది. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపే రోజుల్లో వారిని మానసిక క్షోభకు గురి చేయడం హేయమైన చర్య.దాదాపు 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి హక్కుగా రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం. కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకుంటే గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని దుస్థితికి విశ్రాంత ఉద్యోగులను నెట్టడం శోచనీయం. మరోవైపు నెట్వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించక ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీసులకు వైద్యం అందించే ఇహెచ్ఎస్, జేహెచ్ఎస్, ఆరోగ్య భద్రత పథకాలను సేవలను సైతం అటకెక్కించే పరిస్థితి కల్పించారు. అత్యవసర వైద్య సేవలు అందకుండా చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే బకాయిలు చెల్లించి, ఉద్యోగులు, జర్నలిస్టులు, పోలీసులకు వైద్య సేవలు కొనసాగేలా చూడాలని, రిటైర్మెంట్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బెన్ఫిట్స్ ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. విజయవంతంగా ఉద్యోగాలు పూర్తిచేసి, జీవితంలో విజయం సాధించిన మీ సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కావు. పోరాడి పరిష్కారం చేసుకుందాం. మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది

# రూ. 24 కోట్లతో నిర్మించే బిటీ రోడ్డు

**హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి–** చేవెళ్ల మండలం ముడిమ్యాల్ నుండి మేడిపల్లి వరకు రూ. 24 కోట్లతో నిర్మించే బిటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి బుధవారం శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య , జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు. ముందు చేవెళ్ల పట్టణంలో పిఎసిఎస్ కోఆపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించిన అతిధులు.

# సోలార్ విద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి–** స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతి పై ప్రజా భవన్ లో డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీడియో కాన్ఫరెన్స్. హాజరైన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం

**హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి–** భారతీయ జనతా యువమోర్చా భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు చత్రినాక చేరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శివచంద్ర గిరి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం కాంగ్రెస్ గుండాల దాడి హేమమైన చర్య అని పిరికిపందల చర్యాని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా యువమోర్చా చూస్తూ ఊరుకోదని భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ బద్దలు కొడతామని వారు హెచ్చరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యువమోర్చా నాయకులు అర్జున్, బిట్టు,నర్సింగ్, సిరివెన్నెల, అనిరుద్, మహేష్, సచిన్, సుభాష్, రవి, రోహన్, సాకేత్, తదితరులు పాల్గొనడం జరిగింది



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

**హైదరాబాద్, జనవరి 8, నవ భూమి ప్రతినిధి–** స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ స్పీచ్ పాయింట్స్

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.

మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు



చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ప్ర తీవుంఎశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా..

# ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం

**హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి–** సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా.. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం కేటీఆర్ పై పెట్టిన కేసు అక్రమకేసు 1992లో ఈ కార్ రెస్ నిర్వహించాలని చంద్రబాబు ప్రయత్నించినా.. ఇంతవరకూ ఎవరూ ఈ రేస్ ను తీసుకురాలేదు హైదరాబాద్ ను ప్రపంచ పటంలో కేటీఆర్ నిలిపాడు ప్రధాని కూడా ఈ కార్ నిర్వహణకు ప్రయాణించినా.. సాధ్యపడలేదు.. కేవలం కేటీఆర్ మాత్రమే నిర్వహించాడు ఎవరూ ప్రమోటర్లు ముందుకు రాకపోవడంతో.. హెచ్ఎండిఏ నుండి డబ్బులు చెల్లించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దర్యాప్తు సంస్థలు జేబు సంస్థగా మారాయి న్యాయస్థానాలపై మాకు నమ్మకం ఉంది గతంలో రేవంత్ ఎమ్మెల్యేలను డబ్బులతో కొనుగోలు చేస్తూ దొరికిన దొంగ కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారు గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో జిహెచ్ఎంసి పరిధిలో సీట్లన్నీ బిఆర్ఎస్ గెలవడం వల్ల కేటీఆర్ పై రేవంత్ కుట్రలు హైదరాబాద్ ను అభివృద్ధి చెందింది కేటీఆర్ మీరు ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు అక్రమ కేసులను ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నాము రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తాము మాలోత్ కవిత, మాజీ ఎంపీ అవినీతి లేకున్నా ఏసీబీ కేసు పెట్టిన కేటీఆర్ పేరు బద్నాం చేస్తున్నారు లికేటీఆర్ హైదారాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచే పని చేయడం తప్పా? నిన్న మీరు ఓపెన్ చేసిన ఫ్లై ఓవర్ కూడా మా హయాంలోనిదే రాముడు ఎంత నిజాయితీగా ఉన్నాడో.. మా రాముడు కూడా నిజాయితీగా అన్నారు మోసం, అబద్ధాలు, కేసులు తప్ప మీరు చేసింది ఏమీ లేదు హామీలు అమలు చేయడం చేత కానీ దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు జైలుకి వెళ్లి వచ్చిన రేవంత్ అందర్నీ జైలుకు పంపించాలని చూస్తున్నారు.. ప్రపంచం మొత్తం తిరిగివచ్చిన కేటీఆర్ ప్రపంచ పెట్టుబడులను తెచ్చాడు సునీతా లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి ప్రజల గొంతుకగా కేటీఆర్, హరీష్ రావు లు ఉన్నారు ఏడాది తర్వాత ఇప్పుడు కేసు గుర్తుకు వచ్చిందా? సెక్టార్ లో బెంగళూర్ ను కాదని హెచ్వైడి ను కేటీఆర్ మొదటి స్థానానికి తీసుకొచ్చారు ఈ కార్ రేసింగ్ పై అసెంబ్లీలో చర్చ పెట్టమంటే.. ప్రభుత్వం తప్పించుకుంది. ఇది డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే తప్ప.. ఈ కేసులో అవినీతి జరగలేదు

## ఇది ప్రధాన మంత్రికి 13 నాడు సహకార ధర్మ పీఠం



హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి- ఇది ప్రధాన మంత్రి కి 13 నాడు "సహకార ధర్మ పీఠం " పంపిన మెమోరాండం కు వారు పంపిన సమాధానం. పార్లమెంట్ లో చట్టంలో మార్పు కోరలేదని వ్యవస్థాపక కర్త సంభారపు భూమయ్య ఆరోపించారు బుధవారం నాడు లకిడికపూల్ లో ఆయన పాత్రలతో మాట్లాడుతూ చట్టంలో మార్పు కు అన్ని పార్టీలు కోరాయి, కాని ఆ రోజు " మణిపూర్ ఇష్యూ " గురించి అన్ని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్ ను బహిస్కరించాయి. అప్పుడు ఈ బిల్లు ను ఉన్న సభ్యులతో పాస్ అయిది. యిది రాష్ట్ర అంశం కాబట్టి రాష్ట్ర ప్రజలను, రాష్ట్ర సహకార వ్యవస్థ ను ప్రభావితం చేస్తుందని కాబట్టి రాష్ట్ర అసెంబ్లీ యీ అంశంను చర్చించి ఈ సెక్షన్లు ఆ రెండు చట్టాల నుండి తీసివేయాలని తీర్మానం చేయాలనీ మనం కోరుతున్నా మని ఆయన చెప్పారు.మనం ఈ తరుణం లో స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు మూడు తరాల నుండి చూస్తున్నాం ఏమి కాదు అనే భ్రమలో మనం ఇప్పుడు ఉండలేం మని,. మనం ఈ భ్రమలో ఉన్నపుడే వారు అమలు ప్రారంభిస్తారు. అప్పుడు ఈ "సహకార సౌదం " కూల్చిన తరువాత రాజకీయ పార్టీలు విమర్శించుకుంటే ప్రయోజనం జరుగదని ఈ అమలు పర్యావసనలు ఐదు ఆరు సంవత్సరాల తర్వాత సభ్యునికి అనుభవం వచ్చి అరచి ప్రయోజనం ఉండదు.ఆలోచన చేద్దాం. అని ఆయన చెప్పారు ధర్మాన్ని రక్షించుకుందాం. అని -సంభారపు భూమయ్య. వ్యవస్థపాక ధర్మకర్త. కోరారు

## "గురుకులంలో ఫుడ్ పాయిజన్"



హైదరాబాద్, జనవరి 8 , నవభూమి ప్రతినిధి- కరీంనగర్, శర్మ నగర్ జ్యోతిభాపూలే బీసీ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థకు గురైన (బుధవారం) "గురుకులం లో ఫుడ్ పాయిజన్" పేరిట ప్రచురితం అయిన విషయం బీసీ కమిషన్ దృష్టికి రావడం తో స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ దీనిపై వెంటనే సమగ్రమైన రిపోర్ట్ మూడు రోజుల్లోగా అందించాలని కరీంనగర్ కలెక్టర్ ని లేఖ ద్వారా కోరడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డిని కలిసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు



కుత్బుల్లాపూర్ -జనవరి 8(నవభూమి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మహ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా గంగుల అంజలి యాదవ్ నియమించిన సందర్బంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యదాపూర్వకంగా కలిశారు అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులకు అవగాహన

**కొత్తగూడెం జనవరి 8 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులకు, కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు భాగంగా బుధవారం కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో వాహనాలు అధికంగా పెరగడంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల వలన ప్రయాణికుల భద్రత విషయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. మీరు వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు సంయమనం పాటించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, నిర్దేశిత వేగాన్ని మించి మీ వాహనాలను నడపవద్దన్నారు. ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ప్రయాణికుల ను గమ్యస్థానాలకు చేర్చాలని, ట్రాఫిక్స్ సిగ్నల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమానికి. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై విజయ తోపాటు, సింగరేణి అధికారులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రాదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, జనవరి 08, (నవభూమి ప్రతినిధి) :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా కేపీహెచ్ బీ కాలనీ ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో కేపిహెచ్ బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ గౌడ్ లు పాల్గొని, మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీల ద్వారా మహిళలలో దాగి ఉన్న నైపుణ్యం బయట పడుతుందన్నారు. సంస్కృతి సంప్రాదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలచిన మొదటి బహుమతి ఆర్. దీపిక రూ.5000 లు, రెండవ బహుమతి డి. శిరీష రూ.4000 లు, మూడో బహుమతి ఎం. రేణుక రూ.3000 లు, నాలుగో బహుమతి జి. రాజేశ్వరి రూ2000 లు, ఐదవ బహుమతి బి. లక్ష్మి రూ.1000 లు చొప్పున అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

## కూకట్‌పల్లిలో జీహెచ్‌ఎంసీ మేయర్ విస్తృత పర్యటన

- పర్యటనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్
- దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై మేయర్‌కు వివరణ
- బాలానగర్‌లోని నాలాకు రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలపై వినతి





**కూకట్‌పల్లి, జనవరి 08, (నవభూమి ప్రతినిధి) :** దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, అల్లాపూర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ లు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా బాలానగర్ లోని నాలాను పరిశీలించారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సప్తర్ నగర్, యూసుఫ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, బస్తీ లలో పర్యటించారు. ఇక్కడి నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ లేకపోవడంతో, వరదలు వచ్చిన సమయంలో బస్తీలు మునిగి పోతున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలపైన స్థానికులు మేయర్ కు, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు వీటిని తొలగించాలని కోరారు.అనంతరం జీహెచ్ఎంసీ మేయర్ మాట్లాడుతూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. రెండు బస్తీల మధ్య ఉండే ఈ నాలాకు రిటైనింగ్ వాల్ కట్టడంతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరారు. అనంతరం దోమల బెడద అధికంగా ఉందని ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై దాడికి నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి
- దమ్ముంటే అభివృద్ధి చేసి చూపించండి దాడులు మానుకోండి ఖబర్దార్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** యూత్ కాంగ్రెస్ గుండాలు నిన్న బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి కి నిరసనగా ఈ రోజు మన్సూరాబాద్ డివిజన్ ఎల్ బి నగర్ జాతీయ రహదారి పై కాంగ్రెస్ ప్రభుత్యం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్బంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క ఎన్నికల హామీలు నెరవేర్చకపోగ డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని నిన్న దాదాపు 100మందితో చేసిన దాడిని బిజెపి పార్టీ కార్యకర్తలు పదిమందే 100 మంది గుండాలకు సమాధానం చెప్పారని మూడోందల మంది పోలీసులు వున్నా బిజెపి కార్యకర్తలు గాంధీ భవన్ నాయకుల బట్టలు ఉడదిసారని మా నాయకులు ఆదేశిస్తే ఒక్క కాంగ్రెస్ నాయకుడు బయట తిరగలేని పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, ఎల్ బి నగర్ నియోజకవర్గ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నీళ్ల అంజనకుమార్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్,యంజాల జగన్,కదారి యాదగిరి యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలను నివారించగలుగుతాం ట్రాఫిక్ సిఐ







**కుత్బుల్లాపూర్ - జనవరి 8:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత వారోత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇడియట్ ట్రాఫిక్ సిఐ పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ ను తప్పనిసరి పాటించాలని దీంతో ప్రమాదాలను నివారించడమే కాకుండా మనం క్షేమంగా ఇంటికి చేరుతామని. అన్నారుకార్యక్రమంలో డిపో మేనేజర్ ఆంజనేయులు. నీలవేణి, సందీప్ డిపో డ్రైవర్లు కండక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ట్రస్మా ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్టి- జనవరి 8:(నవభూమి ప్రతినిధి)** టిఆర్ఎస్మా తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్ మానేజ్మెంట్ అసోసియేషన్ వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రమాణ స్వీకరణ మహొత్సవ కార్యక్రమానికి వారి ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని టిఆర్ఎస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, టిఆర్ఎస్ ఎస్మా జనరల్ సెక్రటరీ ఐ. వి రమణ రావు, టిఆర్ఎస్మా స్టేట్ ట్రేసురర్ ఎస్. జయ సింహ గౌడ్ గార్లను శాల్వాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్కూల్ యజమాన్యం వారు తదితరులు పాల్గొన్నారు.






# జెఎన్‌టియులో అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల

## పాఠ్యాంశాలు, కోర్సు నిర్మాణ రూపకల్పనపై ఒక రోజు వర్క్‌షాప్

- రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు వేయి మంది హాజరు







**కూకట్ పల్లి, జనవరి 8, నవభూమి ప్రతినిధి:** విద్యా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మార గలదు ముఖ్య అతిథులుగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, ఏఐసీటీఈ డైరెక్టర్ డా. అమిత్ దత్, డా. కె వెంకటేశ్వర రావు, కే. విజయకుమార్ రెడ్డి, ఎన్.వి. రమణ, ప్రతాప్ హరిదాస్, ఆండ్రూ థంగరాజ్, డాక్టర్ శాండీస్ చింతల,కర్నల్ సాయి శంకర్ లు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టీయూ) హైదరాబాద్, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా "అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాలు %డ% కోర్సు నిర్మాణ రూపకల్పన"పై ఒక రోజు వర్క్‌షాప్ ను బుధవారం జె ఎన్ టి యు హెచ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ యన్ వి రమణ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు సుమారు 1000 మంది వరకు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం, అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాలను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం, ప్రాచీన పద్ధతులను పునర్విమర్శించి, ఆధునిక శాస్త్రసాంకేతికత, పరిశోధన మరియు ఇన్నోవేషన్‌ను సమీకరించాల్సిన అవసరం ఉందని వర్క్ షాప్ లో పలువురు పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థుల ఉపాధి సామర్థ్యాలు పెరగడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం పొందడం, భారతదేశాన్ని ఇంజినీరింగ్ విద్యలో ప్రపంచస్థాయి స్థాయికి తీసుకువెళ్ళడమనే లక్ష్యాలు గా ఈ సమావేశంలో ప్రతిపాదించబడ్డాయి. జేఎన్టీయూ రిజిస్ట్రార్ డా కె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..ఈ ప్రోగ్రామ్ వల్ల ప్రామాణిక విద్యా ప్రమాణాలతో ఉత్తమమైన విద్యార్థులను



తయారుచేయడంలో సహాయపడుతుందని చెప్పారు. రెక్టర్ ప్రొఫెసర్ కే. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ కరికులం ఫ్రేమ్ వర్క్‌ను మూడు స్థాయిలుగా ప్రాథమిక, మధ్య, అభివృద్ధి స్థాయిలుగా విభజించి, పరిశ్రమ అవసరాలు, ఇంటర్న్‌షిప్‌లు, హాకథాన్‌లు, ప్రాక్టికల్ శిక్షణ, ఎం ఓ ఓ సి వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) డైరెక్టర్ డా. అమిత్ దత్ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జెఎన్టీయూహెచ్) నిర్వహించిన కార్యక్రమంలో ఆన్‌లైన్ ద్వారా తన ముఖ్య ప్రసంగాన్ని అందించారు. ఈ ప్రసంగంలో ఆయన సాంకేతిక విద్యలో ఆవిష్కరణలు, పరిశోధన, మరియు అంతరశాఖ దృక్పథాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, మరియు జట్టుగా పనిచేయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా సమాజ సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక విద్య అభివృద్ధి కోసం నిర్మాణాత్మక చర్చలకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబలైజేషన్ ప్రపంచవ్యాప్తంగా విద్యా వ్యవస్థలను ప్రభావితం చేస్తోందని అన్నారు. సమాచార వినిమయంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ పరిణామాలలో భారత విద్యా వ్యవస్థ లిబరల్ ఆర్థిక విధానాలు మరియు ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రభావంతో ప్రధానమైన మార్పులను ఎదుర్కొంటోందని తెలిపారు. విద్య ఖర్చులు తగ్గించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి, ఐ ఐ టి మద్రాస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యం చేసి, ఉన్నత విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం అనివార్యమని చెప్పారు. విద్యా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారానే, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారగలదని స్పష్టం చేశారు. అనంతరం గెస్ట్ ఆఫ్ హానర్ గా ప్రొఫెసర్ ప్రతాప్ హరిదాస్, ఇతర గెస్ట్ ఆఫ్ హానర్ ప్రొఫెసర్ ఆండ్రూ థంగరాజ్, చైర్, సెంటర్ ఆఫ్ అవుట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్, ఐ ఐ టి మద్రాస్, డాక్టర్ శాండీస్ చింతల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఐటి, ఐ టి, ఈ ఎస్ స్కిల్స్ కౌన్సిల్ మరియు నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్, కర్నల్ సాయి శంకర్, పీవీఎస్ఎమ్, నేషనల్ క్వాంటమ్ మిషన్ టెక్నికల్ మేనేజర్, ప్రొఫెసర్ ఆండ్రూ థంగరాజ్, డా. జేపీ టేగర్, లు ఈ వర్క్ షాప్ లో ప్రసంగించారు.

## క్యాలెండర్ 2025 మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరణ

**హైదరాబాద్, జనవరి 8, నవభూమి ప్రతినిధి-** సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 సంవత్సరం క్యాలెండర్ ను రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరజ్ ను అభినందించారు. డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ 2009 లో ప్రారంభమైన సమాచార హక్కు పరిరక్షణ సమితి సమాచార హక్కు చట్టంపై, సామాజిక అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నదని చెప్పారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి తో పాటు ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా సదస్సులు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, చర్చలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం పై, ఎన్నికలపై, సామాజిక అంశాలపై ప్రజలకు



అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాము ఈ యేడాది కూడా విరివిగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రటరీ జనరల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. పి. ధర్మరాజు, హైకోర్టు న్యాయవాది లుక్మాన్ అలి, మెట్టు మధు, కలవాల హరికృష్ణ, గండెల నాగార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, జనవరి 08, (నవభూమి ప్రతినిధి) :**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరత్ నగర్ ఎస్పి నగర్ కాలనీకి చెందిన చుట్టూ గొల్ల హరినాథ్ బాబ్జి, అడ్వకేట్ రఘుపతి రెడ్డి, జీ. ఝాన్సీ, కే. అరుణ లు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలొ నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, మధు గౌడ్ ,అశోక్, వెంకటేష్ యాదవ్, మాధురి రాము, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ నాయక్‌ను పరామర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, జనవరి 08, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకుడు వెంకట్ నాయక్ ను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పరామర్శించారు. బుధవారం వెంకట నాయక్ తండ్రి పెద్దకర్మ కార్యక్రమం ఇంద్ర హిల్స్ లోని వారి నివాసం లో జరుగుతుండడంతో ఎర్రబెల్లి సతీష్ రావు హాజరయ్యారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. వెంకట్ నాయక్ కుటుంబ సభ్యులకు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, కర్ణాటక రాజు, పెద్ద మున్నా, బాలస్వామి, రాంరాజ్, ప్రదీప్, రాజు, అనిల్, కృష్ణ పాల్గొన్నారు

# 10 న ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్‌లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అఖండ శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ ఏడాది జనవరి 10 వ తేదీ సుమారు 3000 మందితో 12 పర్యాయాలు విష్ణు సహస్రనామ పారాయణం ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్ లో జరుగు తుంది .అదే రోజు శ్రీ వెంకటేశ్వర స్వామికి ఉదయాస్తమ సేవలు తిరుపతిలో జరిగిన విధంగా నిర్వహిస్తాం . విష్ణు సహస్రనామ పారాయణం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుంది .ఇది ఒక అద్భుతమైనటువంటి కార్యక్రమం గత ఏడాది కంచి కామకోటి పీఠాధిపతి కార్యక్రమానికి వచ్చారు. రెండు రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఒకే వేదికపై ఇలాంటి కార్యక్రమం జరగలేదు . గత రెండు పర్యాయాలు బృందావన్ గార్డెన్ లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది మీరు కూడా ఈ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానిస్తున్నాము.

# మున్సిపల్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- సిఐటియు, కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి
- సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్




**కుత్బుల్లాపూర్ - జనవరి 8:( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మండల్ ఆఫీస్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ నాయకులు నరసింహ ఎన్ ఎల్లమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, అనంతర కాలంలో మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుండా కార్మికులకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని పలు దపాలుగా విన్నవిస్తూ నిరసనలు తెలియజేస్తున్న, ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పోరాటం చేయటానికి కూడా కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఉద్యోగులకు ఫస్ట్ తేదీన వేతనాలు వస్తున్నట్లు ప్రకటిస్తున్నదని కానీ మున్సిపల్ కార్మికుల విషయంలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికులకు పారిశుధ్యనికి అవసరమైన పనిముట్లు సకాలంలో అందించటం లేదని, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై మున్సిపల్ అధికారుల వేధింపులు అరికట్టాలని కోరారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఎన్ని సార్లు విన్నవించిన అమలు కావటం లేదన్నారు. అధికారులు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకుంటారని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులకు పని ప్రాధాన్యతను బట్టి నిర్ణయించిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకు 19500 వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి శ్రీను లక్ష్మి వెంకటి, కే లక్ష్మి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంధంకుంట చెరువులో అక్రమ అనుమతులు ఇచ్చిన అధికారులు

- ఆకులు సతీష్








**కుత్బుల్లాపూర్ - జనవరి8: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్. కార్పొరేషన్, బాచుపల్లి గ్రామం, సర్వే నెంబర్253/బి, బంధం కుంట చెరువు ఆనుకొని విజన్ కన్స్ట్రక్షన్ ఇరిగేషన్ ఎన్ఓసి అనుమతులు లేకుండా, చెరువు ఎఫ్ టి ఎల్ జోన్ నందు నిజాంపేట్ మున్సిపల్ గత కమిషనర్ రామకృష్ణ మరియు టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ టి పి ఓ ప్రశాంతి కలిసి చేరువులేదని తప్పుడు సైట్ విజిట్ రిపోర్ట్ ఇవ్వడం కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్కి అర్హత లేకుండా %+%౦5 అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం అక్రమ నిర్మాణం జరుగుతున్న ఫిర్యాదు చేసిన హెచ్ఎండిఏ ,ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ మేనేజర్కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 253, బాచుపల్లి గ్రామం నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో బంధం కుంట చెరువు (లాక్ఐడి 285 ఎఫ్ టి ఎల్బఫర్ బోన్ (%=10,11,12,=%13) లోకి వస్తున్న దాదా 899 స్థలంలో భారీ భవన్ నిర్మాణానికి టిఎన్ బి పాన్ ద్వారా ఎలాంటి చెరువు లేదని ఇరిగేషన్ శాఖ %చీూజ% అవసరం లేకుండానే అక్రమ మార్గంలో అనుమతులు ఇచ్చి చెరువు %ఖీు%/ బఫర్ జోన్ ఆక్రమణకి హెచ్ఎండీఏ అధికారులు %ు% నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సహకరించడం బాధాకరం, బాచుపల్లి బంధం కుంట ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ (%=10,11,12,=%13) కోఆర్డినేట్స్ మధ్యలో ఈ భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం. జరిగింది. ఈ విధంగా చెరువు

ఎఫ్ టి యు ల్/ బఫర్ జోన్ ఆక్రమించుకొని, అక్రమ మార్గంలో విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ తప్పుడు పత్రాలు సమర్పించి, నిజాంపేట్ మున్సిపల్ అధికారులను మేనేజ్ చేసి చెరువు నందు ఇరిగేషన్ శాఖ అనుమతులు లేకుండా %ూఏూూ% నుంచి అనుమతులు ఏ విధంగా వచ్చాయో అధికారులే సమాధానం చెప్పాలి. విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ చెరువు ఆక్రమణ, అక్రమ అనుమతుల కాకుండా చాలా వేగంగా నిర్మాణం పూర్తి చేస్తూ ప్లాట్ లోఅమ్మడం ప్రజల్ని మళ్లీ మోసం చేసినట్టే కదా, చెరువు ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఏమాత్రం కూడా చర్యలు తీసుకోకుండా చెరువు అక్రమ నిర్మాణం చేస్తున్న విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీకి నిజాంపేట్ మున్సిపల్ అధికారులు సహకరించడం, చూస్తే బంధం కుంట చెరువు అతి 9 త్వరలోనే పూర్తిగా కబ్జాకి అవకాశం కలదు, అంతేకాకుండా విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ చెరువు ఎఫ్ టి ఎల్ నందు పూడ్చి వేస్తూ మరియు కనక్షన్లు సంబంధించిన మెటీరియల్ కూడా చెరువు ఎఫ్ టీ ఎల్ లో వేస్తూ, కొద్ది కొద్దిగా మట్టి పోస్తూ, మరి కొద్ది రోజుల్లో చెరువు మరి కొంత స్థలాన్ని కబ్జా చేసుకుని నిర్మాణ అనుమతులు పొందే అవకాశం కలదు. కావున ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు సరైన అనుమతులు తీసుకోకుండా చెరువులో నిర్మాణాన్ని పొంది నిర్మాణం చేస్తున్న విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ అనుమతులని తక్షణమే రద్దు చేయడం కాకుండా నిర్మాణాన్ని కూల్చివేసి, %ఖీు%/బఫర్ జోన్ అక్రమించిన వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బంధం కుంట చెరువుని కాపాడాలని, అదేవిధంగా నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ అధికారి సైట్ విసిట్ రిపోర్టో చెరువు లేదని పేర్కొనడం, గత నిజాంపేట్ కమిషనర్ రామకృష్ణ ఈ /టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస టిపిఓ ప్రశాంతి అనుమతులు ఇవ్వడం చెరువుల కబ్జాకి బాహటంగానే మద్దతు ఇవ్వడం పై తక్షణమే చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా ఇరిగేషన్ డిఇ శ్రీనివాస్ ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరించడం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవిత రెడ్డి, అరుణ్ రావు, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.హెచ్ఎండిఏ అధికారులు కాకుండా మున్సిపల్ ఏసిపి శ్రీనివాస్ డిపిఓ ప్రశాంతి సైట్ విజిట్ రిపోర్ట్ సమర్పించడమే కాకుండా చెరువు లేదని ఇవ్వడం విశేషంనిబంధనలకు విరుద్ధంగా గత మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ ఎన్వోసీ లేకుండానే ఎఫ్టిఎల్లో నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన కమిషనర్ రామకృష్ణ

# కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కలిసిన సంఘం అధ్యక్షురాలు నవ్యదేవి





**కుత్బుల్లాపూర్ - జనవరి 8:(నవభూమి ప్రతినిధి)** మార్చి8 వ తేదీన ట్రస్ట్ పదవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివిధ రంగాలకు చెందిన మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారం అందిస్తున్నామని ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి రాధ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులుజే. శ్రీదేవి,ఎం పద్మ, మీరాబాయి, పి. శశికళ, సరిత, విజయశ్రీ, అనిత, పుష్పవల్లి, దీప్తి, రాధిక, అనంతలక్ష్మి పాల్గొన్నారు. పి నవ్య దేవి రజక సంఘ మహిళా అధ్యక్షురాలుగా నియమితురాలై నందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పు బిక్షపతి, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రమా,ఎం సత్యవతి, ఎన్ సత్యవతి తదితరులు పాల్గొనడం జరిగింది.ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి సనత్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఎన్ ఎం సి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకోవడం జరిగింది. అరుణ్ గురు స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జనవరి 8:(నవభూమి ప్రతినిధి)** సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం ఇరుముడి వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,నాగరాజ్ యాదవ్,12వ డివిజన్ సీనియర్ నాయకులు,యువ నాయకులు,అయ్యప్ప స్వామి మాలధారులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వుతున్న జేసీబీ స్వాధీనం

**జూలూరుపాడు,జనవరి 08 (నవభూమి )-** మండల కేంద్రంలో పత్తి మార్కెట్ కు సమీపంలో రెవెన్యూ శాఖకు చెందిన ప్రభుత్వ భూమి నందు మంగళ వారం రాత్రి జూలూరుపాడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎలాంటి రెవెన్యూ,మైనింగ్ శాఖల అనుమతులు లేకుండా జెసిబి తో మట్టి తోలకాలు జరుపుతున్నాడనే సమాచారంపై స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి దాడి చేశారు.

# బిజెపి ఆఫీస్ పై దాడిని ఖండిస్తూ నాగారం బిజెపి నాయకులు నిరసనలు



**నాగారం,జనవరి8,(నవభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాగారం బిజెపి పార్టీ కార్యకర్తల, నాయకులు దాడికి నిరసనగా బుధవారం నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి చౌరస్తా వద్ద నాగారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మునిగంటి సురేష్, కౌన్సిలర్లు బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాగారం బీజేపి ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, కొండబోయిన నాగరాజ్ యాదవ్, ఆర్. రవిందర్ రెడ్డి, బీజేపీ నాయకులు మంచాల మహేందర్, నక్క కిషోర్ గౌడ్, తడసిన సూర్య శేఖర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్ రావు, కర్ర వెంకటేశ్వర్, సురేందర్ రెడ్డి, కౌకుట్ల రాహుల్ రెడ్డి, జూపల్లి నరేశ్, వల్లాల శ్రీనివాస్, మాదవరావు, బానుచందర్, పెద్ది రెడ్డి ప్రసాద్, కొండల్ రెడ్డి, పోడవల రవి కుమార్ యదవ్, వెంకటచారి , రమణాచారి, శ్రీ కాంత్ గౌడ్, మహిళా నేతలు జోతి పాండే, శైలజ, విజయలక్ష్మీ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా .కోట నీలిమ చొరవతో హాకర్ల సమస్య పరిష్కారం

## హాకర్ల వ్యాపారాలను తొలిగించబోమని ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హామీ

**ఖైరతాబాద్, జనవరి 08 (నవభూమి ప్రతినిధి)-** గత కొన్ని రోజులుగా బేగంపేట్ ఓల్డ్ కస్టమ్ బస్తీ లోని చిరు వ్యాపారులు ఎదుర్కొంటున సమస్యను సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. శ్రీమతి కోట నీలిమ ఆదేశాల మేరకు బేగంపేట్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారిని వ్యాపారులు కలిసి వారు ఎదుర్కొంటున సమస్యలను, వారి వ్యాపారాలను తొలిగించవద్దు అని వారికి వివరించి అలాగే వారిని వేరే ప్రాంతానికి తీసుకెల్లి అటు వ్యాపారులకు ఇటు వాహనాల ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారం చేసుకోడానికి అనుమతి కోరడం జరిగింది.డా.కోట నీలిమ చొరవతో పరిష్కారం దిశగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి వ్యాపారాలను తొలిగించబోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభిషేక్ అడపా, షేక్ గౌస్ ,శ్రీనివాస్ రెడ్డి , రాజేందర్ , సుమిత్ కుమార్ , మునీర్ ఖాన్ , సయద్ అల్తామాష్ , మనోజ్ , రాహుల్ మరియు స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది









# యూట్యూబ్‌లలో వీడియోలను చూసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**(1 వ పేజీ తరువాయి)** అదే రోజు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొన్న కూకట్ పల్లి పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బాలానగర్ సి సి ఎస్, కూకట్ పల్లి క్రైం టీం, లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆధ్వర్యంలో 180 సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడుని గుర్తించారు. అదుపులోకి తీసుకున్న నిందితుడి నుండి పలు ఆసక్తికర విషయాలను రాబట్టారు. జాబు చేయడానికి వచ్చిన సాయిరాం ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే క్రమంలో దొంగతనాలను చేయడం కోసం యూట్యూబ్ లలో చైన్ స్నాచింగ్ లకు సంబంధించిన వీడియోలను చూస్తూ, దొంగతనం చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. దీనికోసం మొదటిగా బైకును దొంగతనం చేసి, వివేకానంద నగర్ లో గొలుసు దొంగతనానికి పాల్పడ్డాడు. కాగా దొంగలించిన బంగారు ఆభరణాలను ముత్తుట్ ఫైనాన్స్ లో తాకట్టుపెట్టి, 40 వేల రూపాయలు లోన్ సైతం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సాయిరాం పై ఆంధ్ర ప్రదేశ్ మదనపల్లి పోలీస్ స్టేషన్ లో సైతం కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి 8 తులాల బంగారు ఆభరణాలతో పాటు ఒక సెల్ ఫోను, బైకును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సురేష్ కుమార్ నేతృత్వంలో డిసిపి క్రైమ్స్ కె. నర్సింహ, ఏసిపి కె. శ్రీనివాసరావు, ఎసిపి. సి సి ఎస్, కె. శశాంక్ రెడ్డి, కూకట్ పల్లి సీఐ ముత్తు లతో పాటు బి. వెంకటేశం, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, సిహెచ్.రాజు ఇన్‌స్పెక్టర్ %జజు% బాలానగర్, %ు%. సతీష్ రెడ్డి ఎస్ఐ, గిరీష్, ఎస్ఐ పోచయ్య లు పాల్గొన్నారు. నిందితుని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించి వారికి రివార్డ్ ప్రకటించారు.

# బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం



**కొత్తగూడెం జనవరి 8 నవభూమి ప్రతినిధి:** దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుగుణంగా కార్మికుల శ్రమ దోపిడీ విచ్చలవిడిగా సాగిస్తున్నాయని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ నాలుగు లేబర్ కోడ్ గా ఉపసంహరణ, ఉద్యోగ, ఉపాధి, వేతనాల పెరుగుదల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమస్యల పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని ఇందులో భాగంగా కొత్తగూడెంలో జనవరి 18 జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు జే సీతారామయ్య అన్నారు.

దేశవ్యాప్తంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టియులు సంయుక్త%శీ%గా చర్చలు జరుపుకొని విలీనానికి సిద్ధమైన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విలీన సభను కొత్తగూడెం క్లబ్లో ఈ నెల 18 నిర్వహిస్తున్న సందర్భంగా ఐఎఫ్ టియు కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం ఇప్టు జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి విలీన సభను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో,మోటార్ కార్మికులు,భవన నిర్మాణ, హమాలి కార్మికులు, ఇతర అన్ని విభాగాల కార్మిక సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్, ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరావు,సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్,రామక్రిష్ణ, కొండలరావు, నరసింహ,లక్ష్మి, కళ్యాణి,దేవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుగుణంగా కార్మికుల శ్రమ దోపిడీ విచ్చలవిడిగా సాగిస్తున్నాయని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ నాలుగు లేబర్ కోడిగా ఉపసంహరణ ఉద్యోగ ఉపాధి వేతనాల పెరుగుదల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమస్యల పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని ఇందులో భాగంగా కొత్తగూడెంలో జనవరి 18 జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీతారామయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# సమాజ నిర్మాణంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూల్ పాత్ర ప్రశంసనీయం: మంత్రి పొన్నం

- ట్రస్మా జనరల్ బాడీలో మంత్రి పొన్నం
- రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల్లో 60 శాతం మంది విద్యార్థుల భవితవ్యం ప్రైవేట్ స్కూల్స్‌లోనే
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- అండగా ఉంటామన్న ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి
- ట్రస్మా సభ భారీ సక్సెస్
- భారీ ఎత్తున తరలివచ్చిన కరస్పాండెంట్లు




**పటాన్ చెరువు, జనవరి 8:** సమాజ నిర్మాణంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ పాత్ర ప్రశంసనీయమనీ, రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల్లో 60 శాతం మంది విద్యార్థులకు మంచి విద్యను అందించడం ద్వారా ఎంతో మేలు చేస్తున్నారని రాష్ట్ర, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో జరిగిన ట్రస్మా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సభకు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీరు ఉద్యోగాలు అడుగుతలేరు... ఆర్థిక సాయం అంతకన్నా అడుగుతలేరు... స్వయం ఉపాధి పొందుతూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారన్నారు.

బడ్జెట్ ప్రైవేట్ స్కూల్ సమస్యల పరిష్కారం కోసం మీతో అండగా ఉండి పరిష్కరిస్తామని చెప్పారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పైన సానుకూల దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిస్తానని చెప్పారు. ప్రత్యేకంగా ట్రస్మా ప్రతినిధులతో సమావేశం అవుతానని భారీ ఎత్తున తరలివచ్చిన ప్రైవేట్ కరస్పాండెంట్ల హర్షధ్వానాల మధ్య మంత్రి ప్రకటించారు. మీతో అండగా ఉండడం అవసరమని మేము భావిస్తున్నాం... సమాజ నిర్మాణంలో మీ పాత్ర ప్రశంసనీయం... దీనిని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లోనే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున ప్రధాన బాధ్యత కూడా మీ పైననే ఉన్నదని చెప్పారు. బడ్జెట్ స్కూల్స్ పేరెంట్స్ అదేవిధంగా స్కూల్స్ లో పనిచేసే ఉపాధ్యాయుల సంక్షేమం కూడా బడ్జెట్ స్కూల్స్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు వారికి అండగా ఉంటూ సహకరించాలని సూచించారు.

**ట్రస్మా వేదికగా రాజకీయాలు వద్దని మంత్రి హితవు**

ట్రస్మా విద్యాపరమైన అభివృద్ధి గురించి చర్చించాలి... క్వాలిటీ ఎడ్యుకేషన్ వేదికగా అనేక కార్యక్రమాలు నిర్వహించాలి. అంతేకానీ రాజకీయాల కోసం కాదని ట్రస్మాను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలనుకోవడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. ట్రస్మాను కొంతమంది రాజకీయాల కోసం వాడుకుంటున్న విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తు చేశారు.

**సీజీపీఏ కొనసాగించాలని మంత్రికి వినతి**

పదవ తరగతి విద్యార్థుల పరీక్షలను సీజీపీఏ పద్ధతిలో నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు, కోశాధికారి పీ. రాఘవేంద్ర రెడ్డిలు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉన్న విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. ట్రస్మాకు లీజుకు నామ మాత్రపు అద్దెకు ఇవ్వాలనీ లేదా భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ట్రస్మాకు ప్రభుత్వ గుర్తింపునిచ్చి విద్యాసంబంధ పాలసీలు రూపొందించినప్పుడు సలహాలు.. సూచనలు తీసుకోవాలని కోరారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలను ప్రత్యేకంగా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్, ఇంటర్ నేషనల్ స్కూల్స్ నిబంధనలను వేరు చేయాల్సిన అవసరాన్ని వారు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేట్ స్కూల్స్ లో బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతుంటారని కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ లో ధనిక వర్గానికి చెందిన పిల్లలు చదువుతుంటారని మంత్రికి వివరించారు. కొత్త స్కూల్స్ కు మాత్రమే ఎన్వోసీల విధానాన్ని అమలు చేయాలని పాత స్కూల్స్ కు అన్ని రకాల ఎన్వోసీ లను మినహాయించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఎంఎస్‌ఎమ్ఈలకు మాదిరిగా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ కు రుణాలు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల క్వాలిటీ ఎడ్యుకేషన్ పెరిగి బడుగు బలహీన వర్గాల పిల్లలకు మేలు జరుగుతుందని వివరించారు. కరోనా సమయంలో రెండు సంవత్సరాలు బస్సులు నడుపలేదని, అందువల్ల రెండు సంవత్సరాల గ్రేస్ పీరియడ్ ఇచ్చి ఆ బస్సులు నడుపుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా స్క్రాప్ చేసే విధానం తెలియకపోవడం వల్ల కొంతమంది కరస్పాండెంట్లు రవాణా శాఖ నిబంధనల మేరకు స్క్రాప్ చేయకుండా అమ్మేసుకున్నారని వారికి మరొక అవకాశం ఇచ్చి రవాణా శాఖ నిబంధనల మేరకు స్క్రాప్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.




**ట్రస్మాకు అండగా ఉంటాం**

ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి లు మాట్లాడుతూ ట్రస్మాకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. ట్రస్మా చేస్తున్న వినూత్న కార్యక్రమాలు మేము ఎప్పుడూ గమనిస్తున్నామని చెప్పారు. దిగువ మధ్య తరగతి మరియు మధ్య తరగతి వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రైవేట్ స్కూల్స్కు అండగా ఉంటామని చెప్పారు. విద్యా వికాసం కోసం పాటుపడుతున్న బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ కోసం తాము అండగా ఉంటామని చెప్పారు.

**ట్రస్మా స్కూల్స్ అభివృద్ధి కోసం వార్షిక ప్రణాళికల మేరకు ముందుకు సాగుతాం: ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్**

బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధి కోసం వార్షిక ప్రణాళికల మేరకు నిరంతరం పనిచేస్తామని... విద్యార్థుల బోధన సామర్థ్యాలను మెరుగుపరచడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ చెప్పారు. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంచడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాల క్వాలిటీని పెంచడం కోసం ఇప్పటివరకు 25వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామని ఇది నిరంతరం కొనసాగుతుందని ప్రకటించారు. విద్యారంగంలో వచ్చే నూతన పోకడలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు అందజేస్తూ టెక్నాలజీని అనుసంధానం చేసే విధంగా కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే రీతిలో బోధన కొనసాగేందుకు తాము కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. విద్యా ప్రమాణాలను పెంచి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా ఉండే ప్రయత్నిస్తామని చెప్పారు.

**ట్రస్మా జనరల్ బాడీ తీర్మానాలు**

ట్రస్మా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు డిసెంబర్ 28న ఆన్లైన్ బ్యాలెట్ పద్ధతిలోఎన్నికలు జరిగాయి. బుధవారం సుమారు రెండువేల మంది ప్రతినిధులతో పటాన్చెరులో పెద్ద ఎత్తున వార్షిక జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ట్రస్మా 33 జిల్లాల ప్రతినిధులు తరలిరావడంపై సమావేశం వర్షం వ్యక్తం చేసింది. 33 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధుల సమక్షంలో వార్షిక ప్రణాళికను కూడా ఖరారు చేశారు. కరస్పాండెంట్ల అభివృద్ధి కోసం నాయకత్వ శిక్షణ మరింతగా నిర్వహించేందుకు తీర్మానించారు. అదేవిధంగా విద్యా ప్రమాణాలు పెంచే లక్ష్యంగా అభ్యసనా సామర్థ్యాల కోసం శిక్షణలను నిరంతరం చేయాలని కూడా తీర్మానించారు. ట్రస్మా ఎలక్షన్ కమిషన్ ఇప్పటికి ఏడు జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించిందనీ, టర్మ్ అయిపోతున్న జిల్లాల వారీగా ఎన్నికలు నిర్వహించే అధికారాలను ఇస్తూ జనరల్ బాడీ తీర్మానం చేసింది. అదే విధంగా రీసెర్చ్.. ట్రైనింగ్ డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని, బిల్డింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, క్రమశిక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని, సభ్యత్వం డాటా అప్డేట్ చేసుకోనేందుకు 100 రూపాయలు చెల్లించి రెన్యువల్ చేసుకునే అవకాశాన్ని కూడా ఇస్తూ జనరల్ బాడీ తీర్మానించింది. బైలాస్ అమెండ్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని, అఫీషియల్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని కూడా వారు ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిషన్ చైర్మన్ నారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి కొమురయ్య, సుందర్, బండి లక్ష్మణ్, నాగరాజు, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, గొట్టి పర్తి భాస్కర్, బండి లక్ష్మణ్, బత్తుల లక్ష్మణ్,జిల్లా నాయకులు ఉమామహేశ్వరరావు, గుల్షన్ జనార్దన్ రెడ్డి, తేజ,మాదాల సతీష్, అచ్చయ్య, రామ్మోహన్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ చూపిన బేబీమూన్ విద్యార్థులు

**ఖమ్మం, నవభూమి జనవరి 7:** ఖమ్మం నగరంలోని బేబిమూన్ పాఠశాలకు చెందిన ఎండి రయాన్, ఎండి అయాన్ ఇరువురు చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక రంగాలలో తమ అద్భుత ప్రతిభను చాటుతూ పలువురి ప్రశంసలను పొందుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఈనెల 5వ తేదీన జాతీయ కరాటే ఛాంపియన్షిప్ స్టార్ డ్రాగన్ కరాటే క్లబ్ వారు నిర్వహించిన కరాటే పోటీలో సోదరులు ఇరువురు తమ అత్యుత్తమ ప్రతిభను చాటి కరాటే పోటీలో ఎల్లో బెల్ట్లు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపును పొంది ఔరా అనిపించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగవేలాదిమంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని అనేక రంగాలలో స్థిరపడేలాగా అత్యుత్తమ విద్యార్థులుగా పౌరులుగా జాతి సంపదగా తీర్చిదిద్దటంలో తాము ఎంతో కృషి చేస్తున్నామని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పురరజనులకు ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో కూడా మరిన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా వారిని ప్రశంసిస్తూ ఆశీర్వదించారు. పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ గత 46సంవత్సరాల సుదీర్ఘకాలం నుంచి మా పాఠశాలలో విద్యనభ్యసించిన ఎందరో ఆణిముత్యాలాంటివిద్యార్థులు దేశ విదేశాల్లో పలు రంగాలలో పనిచేస్తూ తమ ప్రతిభ పాటవాలు ప్రపంచానికి చాటుతూపాఠశాల పేరు ప్రఖ్యాతులను ఖండాంతరాలలో కూడా విస్తరింపజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ చదువుతోపాటు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారిని మనస్పూర్వకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ అన్ని రంగాలలో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.